
ఆదిలాబాద్-మంచిర్యాల
సూర్య
www.suryaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
బుధవారం 27 నవంబర్ 2024 , పేజీలు 03

## అస్పిరేషనల్ కార్యకలాపాలలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు చర్యలు - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



2లో

## రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్





అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులకు, ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగం అనేది ఆత్మ వంటిదని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు అనేవి ప్రజల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతాయన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతల కృషిని కొనియాడారు. ఆనాటి మేధావుల కృషి వల్ల మనకు పటిష్టమైన రాజ్యాంగం లభించిందన్నారు. అధికారులు, సిబ్బందితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు, ప్రజలు రాజ్యాంగ విలువలు పాటిస్తూ దేశ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మెప్మా పీడీ సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**





2లో

## జాతీయ రహదారి నిర్మాణానికి సహకరించాలి


**● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్,26, సూర్య మేజర్ న్యూస్ :**
జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణానికి ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం రొమ్మిపూర్లో ప్రారంభమైన జాతీయ రహదారి 163జి పనులను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 334 కిలోమీటర్ల మేర ఉంటుందని, జిల్లా ప్రజలు రహదారి నిర్మాణానికి సహకరించాలని తెలిపారు. రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో చెట్లు, బోర్లు, పైప్లు ఇతరత్రా నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా పరిహారం కొరకు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని కుందారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. మిగితా...2లో

## పల్లెల్లో కలకలం రే పుతున్న కల్తీ కళ్ళు అమ్మకాలు


**ఇచ్చోడ ,నవంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**
అభం శుభం ఎరుగని పచ్చని పల్లెల్లో కల కలం రేపుతున్న కల్తీ కళ్ళు. ఇచ్చోడ మండల కేంద్రంలోని సిరిచేల్మా గ్రామంలో ఎరులై పారుతున్న కల్తీ కళ్ళు విక్రయాలు, నోరు మెదపని అబ్కారి శాఖ



అధికారులు. పచ్చని సంసారంలో చిచ్చు పుటిస్తున్న కల్తీ కళ్ళు అమ్మకాలు. గిరిజన ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని తమ స్వార్ధ పూర్వ ఆలోచనలతో అమాయక ప్రజలను మత్తుకు బానిస చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కల్తీ కళ్ళు విక్రయ యజమానులు. ఇకనైన అబ్కారిశాఖ అధికారులు స్పధించి కల్తీ కళ్ళు విక్రయాలను నిషేధం చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు.

## రత్నాపూర్ కాండ్లీ పాఠశాల సందర్శించిన - డిఈఓ

**నిర్మల్ నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ మండలంలోని రత్నాపూర్ కాండ్లీ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు మంగళవానం సందర్శించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని పరిసరాలు,తరగతి గదులు,ఆటస్థలం, త్రాగునీరు మొదలైన వాటిని పరిశీలించారు. విద్యార్థుల యొక్క హాజరును మెరుగుపరచాలని, విద్యార్థులకు నాణ్యమైన సరుకులతో మెనూ ప్రకారం చక్కటి భోజనము అందించాలని, విద్యార్థులకు వ్యాయామ పీరియడ్ కేటాయించి చక్కటి ఆటలు ఆడించి, శరీర ధారుఢ్యం పెంపొందించాలని,ఆరోగ్యవంతులుగాతీర్చిదిద్దాలని ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు క్రమంతప్పకుండా పాఠశాలకు,ప్రత్యేక తరగతులకు హాజరుకావాలని, ఉపాధ్యాయులు చెప్పిన విషయాలు చక్కగా అవగాహన చేసుకుని, ప్రతిరోజు స్లిప్ టెస్ట్‌లు రాయాలని, వెనుకబడిన విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు శ్రద్ధగా ఒక ప్రణాళిక ప్రకారం చదువుకొని పదవ తరగతిలో 100 % ఉత్తీర్ణతతో పాటు, 10 కి 10 జీపీఏ లు సాధించాలనిసూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయ స్వప్న,ఏ.ఎస్.సి.లింబాద్రి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# జాతీయ రహదారి నిర్మాణానికి సహకరించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ విస్తరణాధికారులను కేటాయించాలని, సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధృవపత్రం జారీ చేయాలని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో త్వరితగతిన నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు



తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలని, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం క్లీనర్లను ఉంచడం జరిగిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, త్రాగునీరు, నీడ, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు సమయంలో సంబంధిత రైతులు రశీదు జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ వనజారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకోవాలి.

#### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,నవంబర్26, సూర్య మేజర్ న్యూస్ :**

01-01-2025 నాటికి 18 సం.ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని ఐ.బి. చౌరస్తా నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 2కె రన్ కార్యక్రమంలో నోడల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్తో కలిసి పాల్గొని మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 సం॥లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. జాబితాలో రెండు మూడు ఎపిక్ కార్డులు కలిగిన, చిరునామా మారిన, మరణించిన వారి వివరాలు మార్పులు, సవరణలు, తొలగింపులపై భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపులపై విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించాలని. నూతన ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఓటు నమోదు చేసుకునేందుకు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకుంటుందని, ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఓటు ఆవశ్యకత, ఓటరు నమోదు, జాబితాలో మార్పులు ఇతర అంశాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

**లక్షెట్టిపేట,నవంబర్,26సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని 63వ జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం వాహనాలు తనిఖీ నిర్వహించారు. తాగి వాహనాలు నడపడం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడతాయాన్నారు. తాగి వాహనాలు నడపడం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో రెండో ఎస్సై రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



### నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ యోగను భాగం చేసుకోవాలి.

#### - ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో యోగ కేంద్రంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్

నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ యోగ ను భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆయుష్ విభాగానికి ఆధ్వర్యంలో యోగ శిక్షణ కేంద్రాన్ని వైద్యశాఖ అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన జీవితానికి యోగ ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగను భాగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యోగా కేంద్రంలో యోగ నిపుణులచే శిక్షణను అందివ్వడం జరుగుతుందన్నారు. యోగ వలన మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని యోగ సాధన చేయాలన్నారు. నిత్యం యోగ సాధన వల్ల ఎన్నో రకాలైన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చునని, రోగ నిరోధక శక్తి అధికమవుతుందని తెలిపారు. యోగా శిక్షణ కేంద్రానికి అనుబంధంగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో 10 యోగ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలందరికీ యోగా చేరువయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రాజేందర్, ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆర్ఎంవో సుమలత, ఆయుష్ విభాగపు వైద్యాధికారి గంగాదాస్, డిసిఎచ్ డా. సురేష్, తహసిల్దార్ రాజు, అధికారులు, వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





### అస్పిరేషనల్ కార్యకలాపాలలో భాగంగా మౌళిక వసతుల కల్పనకు చర్యలు

#### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

అస్పిరేషనల్ జిల్లా కార్యకలాపాలలో భాగంగా మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీ నుండి కేంద్ర ప్రబారి రజత్ కుమార్ సైని అస్పిరేషనల్ జిల్లా కార్యకలాపాలలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అస్పిరేషనల్ జిల్లా బ్లాక్ క్రింద కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో గల గిరిజన పాఠశాలలు అదనపు గదులు నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటున్నామని, అంగన్ వాడి భవనాల నిర్మాణం,గిరిజన గురుకులాలలో, ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు చలి తీవ్రత దృష్ట్యా వేడి నీటిని అందించేందుకు గీజర్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన గ్రామాలలో మిషన్ భగీరథ పథకం ద్వారా, శుద్ధ జలం అందరి గ్రామాలలో ఆర్. ఓ. ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, గిరిజన ప్రాంతాలలో వ్యాధులకు గురైన వారిని ఆసుపత్రికి తరలించేందుకు వెంటిలేటర్తో కూడిన అంబులెన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని కాగజ్ నగర్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళలకు మహిళా శక్తి పథకం క్రింద కొట్టు కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వేస్ట్ ప్యాకేజీ యూనిట్లు, మిల్క్ ప్యాకేజింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులతో అంచనా ప్రతిపాదనలు రూపొందించి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆస్పిరేషనల్ జిల్లా కార్యకలాపాలలో భాగంగా గిరిజనుల సంక్షేమ, అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సంపూర్ణత అభియాన్ జిల్లా సమన్వయకర్త మణివేలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### దేశ ప్రజల సార్వభౌమధికారం రాజ్యాంగం

#### - ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**బెల్లంపల్లి, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజల సార్వభౌమత్వానికి సాక్షి అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో



భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం అంటే దేశ పౌరులందరికీ భవిష్యత్తును నిర్ణయించిన రోజు అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు స్వేచ్ఛ లభించింది అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో సహా మున్సిపల్ కౌన్సిలర్లు రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు బండి ప్రభాకర్ యాదవ్ ,గెల్లి రాజలింగు యాదవ్, షేక్ అస్మా, షేక్ అప్సర్, తామర శ్రీనివాస్, పోతరాజుల లీల, సురేష్, బొడ్డు నారాయణ, కాంగ్రెస్ నాయకులు సూరం బానేష్, పోలు శ్రీనివాస్ ,ఎలిగేటి శ్రీనివాస్, సత్యనారాయణ పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### సోనేరావు కుటుంబనికి పరామర్శించిన మైనార్టీ నాయకులు

**జైనూర్ నవంబర్ 26 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండలం లోని మర్లవాయి గ్రామానికి చెందిన కరోబారి జుగునక సోనేరావు సతీమణి రాధబాయి మృతి చెందగా. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ముఖీద్, జామ మస్జిద్ అధ్యక్షుడు బియబాని ఫాజీల్, పేందుర్ ప్రకాష్,మాజీ కో అప్షన్ ఫేరోజ్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నడి లింగు, గ్రామ పటేల్ ఆత్రం హనుమంతు రావుతో కలిసి మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

## - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి





**మంచిర్యాల ప్రతినిధి,26నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం న్యూఢిల్లీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్నమారెడ్డి, రాష్ట్రం నుండి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి. ఎస్. వాహన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి. పౌరసరఫరాలు మార్కెటింగ్ శాఖల అధికారులతో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, ఇందులో భాగంగా రాష్ట్రంలో 8 వేల 100 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించగా ఇప్పటి వరకు 5 వేల 12 కొనుగోలు కేంద్రాల ద్వారా 24 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో దొడ్డర భాస్యం 17 లక్షల తిక వేల మెట్రిక్ టన్నులు, సన్నరకం 6 లక్షల 64 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, ఇప్పడి వదు 2 లక్షల 75 వేల మంది రైతుల ఖాతాలలో 3 వేల 603 కోట్ల రూపాయలు ఆమె చేయడం అడిగిందని తెలిపారు. సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో. సన్నరకం, బొడ్డురకం ధాన్యం కొనుగోలులో ఎలాంటి అక్రమాలు అరగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం త్వరలో రేషన్ కాదా వసతిగృహాలు,గురుకులాలకు సన్న బియ్యం అందించే కార్యక్రమం దేపట్టనున్నందున.ఆ దిశగా నన్న కరం భాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీర, ఇతర అన్ని మౌలిక మనతులు కల్పించాలని, గర్ని నందులు, టార్పాలిన్ కవర్లు కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం ప్రతి రానుగోలు కేంద్రంలో ప్యాడ్ క్లీనర్స్ అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.వరికోత సమయంలో హార్వెస్టర్ నిర్దిష్ట వేగం వినియోగించినట్లయితే అప్పుడే నాణ్యమైన దాన్యం వస్తుందని, అధికారులు పర్యవేక్షించాలని తెలిపాను, సన్నరకం ధాన్యాన్ని బోనస్ వెల్లిస్తున్నందుగ వ్యవసాయ విస్తరణాధికారులు భాగ్యాన్ని గుర్తించి ధృవీకరణ పత్రం అందనంతో జాగ్రత వహించాలని, నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన దాగ్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యం తూరంలో తరుగు చేయకూడదని, భాన్యం కొనుగోలు చేసిన సమయంలో సంబంధిత రైతుకు రశీదు జారీ చేయాలని, ధాన్యల కొనుగోలు జరిగిన వెంటనే ట్యాబ్లో సంబంధిత రైతుల వివరాలు నమోదు చేసి వెంటనే కేటాయించిన ప్రకారంగా రైగ్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని తెలిపారు. దాన్యం దిగుమతిలో రైస్ మిల్లర్లు అలస్యం చేయకుండా అధికారులు పర్యవేక్షించాలని, రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం, అలసత్వం వహించినట్లయితే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధిత రైతు ఖాతాలలో నగదు 3 రోజులలోగా జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహబూబ్నగర్లో ఈ నెల 30న రైతు వండగ విజయోత్సవంలోగా ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి యా రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు ప్రక్రియ పూర్తి చేసి వారి ఖాతాలలో నగదు జను చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపాడు. భాన్యం కొనుగోలంలో ఉమ్మడి జిల్లా ఆన్చార్డ్ మంత్రులు, ప్రత్యేక అధికారులు, జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు వారి పరిధిలోని కొనుగోలు ప్రక్రియను సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీవన్ మాట్లారుతూ జిల్లాలో ఖరీఫ్ 2024-25 సంవత్సరానికి గాను 3 లక్షల 4 వేల 340 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇప్పటి వరకు జిల్లాలో వేల మెట్రిక్ బస్సుల బొగ్గురరం, 79 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేసి వేయి 072 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక అధికారిని నియమించాలని నిబంధనల ప్రకారం నాణ్యమైన భాగ్యాన్ని కొనుగోలు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపాడు భార్యం కొనుగోలు జరిగిన వెంటనే సంబంధిత వివరాలు ట్యాబ్లో నమోదు చేసి ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం భాస్యం తరలించాలని కొనుగోలు జరిగిన 3 రోజులలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గలాపత్ మోపలాల్, జిల్లా పౌర సరఫరాల అధివారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికార గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, పాద సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ సంబంధిత అధికారులు తదితరులు పాల్టోన్నారు.

## వివక్షతా రాహిత్యం లేకుండా భారత రాజ్యాంగం నెలకొల్పబడింది

### - సీనియర్ సివిల్ న్యాయమూర్తి అర్పిత మారం రెడ్డి

**మందమర్రి, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజలకు సేవలు అందించడానికి శాసన నిర్మాణ, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థ ఈ మూడు వ్యవస్థలను పరస్పర సమన్వయంతో పనిచేసే విధంగా ప్రతి వ్యవస్థకు హద్దులను నిర్ణయించి వివక్షతా రాహిత్యం లేకుండా భారత రాజ్యాంగం నెలకొల్పబడిందని సీనియర్ సివిల్ న్యాయమూర్తి, న్యాయ సేవాధికార జిల్లా కార్యదర్శి అర్పిత మారం రెడ్డి తెలిపారు. జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆదర్శ పాఠశాలల్లో మంగళవారం న్యాయ సేవల విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ న్యాయమూర్తి అర్పిత మారం రెడ్డి హాజరై సమానత్వపు హక్కు, ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టంతో పాటు పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశం యొక్క రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం, భారత రాజ్యాంగ నిర్మాతల కృషిని గుర్తించేందుకు ప్రతి ఏటా నవంబర్ 26న భారత న్యాయ దినోత్సవం జరుపుకుంటామని, వివాదాల సామరస్య పరిష్కారం, చట్టపరమైన హక్కులు, ఉచిత న్యాయ సేవలు, లోక్ అదాలత్, సమానమైన న్యాయం గురించి, రాజ్యాంగం కల్పించే ప్రముఖ విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం పాలకులకు అధికారాలు ఇవ్వడమే కాకుండా దానికి జవాబు దారి తనాన్ని జత చేసిందని, ప్రస్తుతం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ సమానత్వం రాజ్యాంగం ద్వారా సంక్రమించినవేనని, అందరు రాజ్యాంగం గూటి కిందకే నని అన్నారు. మన రాజ్యాంగంలో పొందుపరచబడినటువంటి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ సూత్రాలను గౌరవిస్తామని, దేశం యొక్క ప్రాథమిక విలువలకు కట్టుబడి ఉండాలని అన్నారు. పౌరుల హక్కులను రాజ్యాంగంలో వివరించారని, దానిని ఎల్లప్పుడూ తగనుగుణంగా అనుసరించాలని ప్రతి పౌరులు వారి హక్కులను తెలుసుకొని, దేశ పురోగతిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులు జిల్లా న్యాయమూర్తి అర్పిత మారం రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం దేశభక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.




## బెల్లంపల్లి పట్టణంలో బస్తీ దవాఖానాల ఆకస్మికంగా తనిఖీ

### - ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి.

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్

**బెల్లంపల్లి, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ బెల్లంపల్లి పట్టణంలోని రద గంభాల బస్తి దవఖానాలను అకస్మికంగా



సందర్శించి తగు సూచనలను జారీ చేసినారు. సమయపాలన పాటించాలని రోజుకు 50 నుంచి 60 మంది ఓపి వస్తున్నందున ఓపి రిజిస్టర్లు పైద్యాధికారులు సరిగా మైంటైన్ చేయాలని మరియు రోగులకు సరైన వైద్యం అందించాలని అదేవిధంగా అవగాహన కార్యక్రమాల కోసం ఐఈసీని సక్రమంగా వివరించాలని, ఆస్పత్రిలో అన్ని రకాల మందులను ఉంచుకోవాలని వైద్యులకు సూచనలు జారీ చేసినారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమంత్ రెడ్డి, స్వప్న, మురళి, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస మీడియా అధికారి పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**గుడిహత్నూర్: నవంబర్'26 మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోని శాంతాపూర్ గ్రామంలో 12 లక్షలతో మంజూరైన



నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను చిన్నారులు ఘన స్వాగతం పలికారు. అంగన్వాడి భూమి పూజ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే ను శాంతాపూర్ గ్రామస్తులు శాలువతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామపంచాయతీ కార్మికులను శాలువాతో సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి భవన నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్ అబ్దుల్ హై, ఎంఈఓ. రాథోడ్ ఉదయ్ రావ్, బిఆర్ఎస్ నాయకులు తిరుమల గౌడ్, జాదవ్ భీంరావ్,తెలంగే మాధవ్, ప్రకాష్, కల్లేపల్లి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగమే గొప్ప గ్రంథం- అశోక్ మహెూల్కర్

**వాంకిడి నవంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**

అన్ని గ్రంథాలలో భారత రాజ్యాంగమే గొప్పదని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార ఆవరణలో బౌద్ధ సంఘం, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచి దేశ ప్రజలు స్వేచ్ఛగా రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు. అంతకు ముందు బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ మండల అధ్యక్షుడు జైరాం ఉప్రే, సమాజ్ అధ్యక్షులు విలాస్, రాజేంద్ర ప్రసాద్, నాయకులు విజయ్, హంసరాజ్, శ్యాంరావు దుర్గే, రాజేశ్వర్, దేవాజీ, రోషన్, పాండు, ప్రతాప్, సిద్ధార్థ యువజన సంఘం నాయకులు, ఎర్ర మా అబ్బాయి మహిళా మండలి సంఘం సభ్యులు కమల జాదే, గంగుబాయి కోబ్రా గడే , బీజుబాయ్ తదితరులు పాల్గొన్నారు.

